జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 19 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయాలి



### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

బోయిన్ పల్లి,మార్చి18.(ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి, కొత్త కమ్యూనిటీ హాళ్లను మంజూరు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అసెంబ్లీలో డిమాండ్ చేశారు.బుధవారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కమ్యూనిటీ హాళ్లకు తగిన నిధులు కేటాయించకపోవడంతో



### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలులో

# ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి భారీ ధర్నా



రాజేంద్రనగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు.

# స్వచ్ఛ చేవెళ్ల లక్ష్యం..

- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
- తెల్లవారుజామునే వీధుల్లోకి ప్రజాప్రతినిధులు!



# మాదాపూర్ గాంధీ శిల్ప బజార్ హస్తకళ మేళ కూచిపూడి నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి,మార్చ్ 18 (ప్రజాజ్యోతి): మాదాపూర్ శిల్పారామం లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళా మేళ లో ఏర్పాటు చేసిన ఉత్పత్తులు గోండ్ పెయింటింగ్,మధుబని, పెయింటింగ్,కలంకారీ చీరలు,బాతిక్ పెయింటింగ్ డ్రెస్సెస్,క్రిస్టల్స్,మంగళగిరి చీరలు,ఎంబ్రాయిడరీ బ్లౌజ్ లు మరెన్నో ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నటరాజ నృత్యాలయా గురువు జ్యోతి రెడ్డి శిశయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతాగానో అలరించింది.పలుకే బంగారమాయె,గణపతి తాళం,తరంగం,జతిస్వరం,అన్నమాచార్య కీర్తన,

# మైనార్టీలకు అండగా ప్రభుత్వం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- రంజాన్ కిట్ల పంపిణ



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా ఈద్ కానుకల పంపిణీ

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చ్ 18 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం మజీద్ బండ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మైనారిటీ సోదరులకు అందించిన ఈద్ కానుకల పంపిణీ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డివిజన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జహంగీర్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ (టీంకు),ఇమ్రాన్,రిషి రాయ్,లావణ్ కుమార్,నాగరాజ్ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.వారు తమ చేతుల మీదుగా స్థానిక ముస్లిం సోదరులకు ఈద్ కానుకలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా పండుగలను అందరూ సంతోషంగా జరుపు కోవాలన్నదే ప్రభుత్వ ఆశయమని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# మాదాపూర్ గాంధీ శిల్ప బజార్ హస్తకళ మేళ కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,మార్చ్ 18 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళా మేళ లో ఏర్పాటు చేసిన ఉత్పత్తులు గోండ్ పెయింటింగ్,మధుబని, పెయింటింగ్,కలంకారీ చీరలు,బాతిక్ పెయింటింగ్ డ్రెస్సెస్,క్రిస్టల్స్,మంగళగిరి చీరలు,ఎంబ్రాయిడరీ బ్లౌజ్ లు మరెన్నో ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నటరాజ నృత్యాలయా గురువు జ్యోతి రెడ్డి శిశయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతాగానో అలరించింది.పలుకే బంగారమాయె,గణపతి తాళం,తరంగం,జతిస్వరం,అన్నమాచార్య కీర్తన, గరుడ గమన,పుష్పాంజలి,మూషిక వాహన,కృష్ణ శబ్దం,దేవా దేవం భజే,ఆనంద తాండవం మొదలైన అంశాలను కళాకారులను ధార్మిక, శ్రేయ,చార్విక,అనన్య,మోక్ష,రమ్య,శాన్వి,పార్వతి ,జ్ఞానశ్రీ, మౌనిక,మొదలైన ఏవరు ప్రదర్శించి మెప్పించారు.రేపు పరాభవ నామ తెలుగు నూతన సంవత్సరం పండగ పురస్కరించుకొని శిల్పారామం మాదాపూర్ లో సంపాదకులు, జ్యోతిష్యులు ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య సాగి కమలాకర శర్మ చే పంచాంగ పఠనం డాక్టర్ బిందు అభినయ్ శిష్య బృందం చే ఉగాది వైభవం కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. సందర్శకులు అధిక సంఖ్యా లో పాల్గొని ఉగాది పండుగను జయప్రదం చేయవలసినదిగా స్పెషల్ ఆఫీసర్ కోరుతున్నారు.



# కాలభైరవ ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



**ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి** ఉప్పల్ భగాయత్ లో స్వయంభూగా వెలసిన శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో అమావాస్య బుధవారం ఉదయం 6-05 నుండి 7.10 పంచామృత మహా అభిషేకం,7.10అలంకరణ, 8-00 హోమం, మధ్యాన్నం 12-00 అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గుమ్మడికాయ, కాకర,కంద, నిమ్మకాయ, నారికేల, దీపారాధనలు ప్రత్యేక విశేషం, అమావాస్య సందర్భంగా జరిగే హోమము కార్యక్రమంలో పాల్గొని గోత్రం పేర్ల తో అర్చన చేయించుకోవడం విశేషం అభిషేకానంతరము అలంకరణ హారతి కార్యక్రమాలలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ద్వారా కాలభైరవ స్వామి దివ్య అనుగ్రహం తో భక్తులు ఆశీర్వాదాలు తీసుకొని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజల లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరి మీద కాలభైరవస్వామి ఆశీస్సులు ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు అనంతరం కాలభైరవ స్వామి ఆలయ కమిటీ ఎమ్మెల్యే ను కాలువతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మిరియాల ప్రీతం చేతుల మీదుగా రంజాన్ కతోఫా

### - మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



**శేరిలింగంపల్లి,మార్చ్ 18 (ప్రజాజ్యోతి):** చందానగర్ రంజాన్ పండుగను పురస్కరించుకుని మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిరియాల ప్రీతం తన నివాసం వద్ద ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200 కుటుంబాలకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన కిట్లను అందజేశారు.ప్రతి కిట్‌లో గోల్డ్ డ్రాప్ ఆయిల్ (1 లీటర్), బియ్యం (2 కిలోలు), షుగర్ (1 కిలో), బాదం (100 గ్రాములు), జీడిపప్పు (100 గ్రాములు), కిస్మిస్ (100 గ్రాములు), టీ ప్యాకెట్, పసుపు, కారం,సేమియా (అర కిలో) వంటి అవసరమైన వస్తువులను చేర్చారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ...రంజాన్ పండుగ అనేది సేవ,త్యాగం,సహనానికి ప్రతీక.ఈ పవిత్రమైన సందర్భంలో ప్రతి కుటుంబం సంతోషంగా పండుగను జరుపుకోవాలని మా ప్రయత్నం. సమాజంలో ఎవరూ కష్టాల్లో ఉండకూడదనే ఉద్దేశంతో ఈ చిన్న సహాయం చేస్తున్నాం. అన్నదానం,సేవ చేయడం మన సంస్కృతి,దాన్ని కొనసాగించడం మన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘునాథ్ రెడ్డి,అక్బర్ ఖాన్,అంజాద్, యూసుఫ్, మోయిస్,హనీఫ్,మహమ్మద్ మోయిస్ ఖాసిం, పరదేశి నాయుడు,చంద్రశేఖర్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఐఈటి కళాశాలలో ముగిసిన ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

### - నైపుణ్యం కనబరిచిన విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు




**మేడ్చల్, మార్చి 18 (ప్రజాజ్యోతి)** మేడ్చల్ సర్కిల్ పరిధి మైసమ్మ గూడలోని మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 45 రోజుల ఇండస్ట్రీ రెడీ ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ ప్రోగ్రాం బుధవారం నాటికి విజయవంతంగా పూర్తయిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. 45 రోజుల పాటు కళాశాలలో జరిపిన సదరు ప్రోగ్రాంను టెక్ సైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించమన్నారు. 100 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేసామని చెప్పారు. ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ అనే ప్రోగ్రాం విద్యార్థులకు తమ భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రోగ్రాంలో నైపుణ్యం కనబరిచిన 15 విద్యార్థులను టిఎస్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ లోకి నియామకం జరిపి ఉద్యోగ నియామక పత్రాలను అందించామని టిఎస్ఎస్ సీఈవో డాక్టర్ శ్రవనన్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఏ ఓ డాక్టర్ హనుమాజీ, డీన్ రెహమాన్, హెచ్వోడి రాము, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అమావాస్య సందర్భంగా అన్నప్రసాదం పంపిణీ: ముద్దం నరసింహ యాదవ్

### - ఓల్డ్ బోయిన్‌పల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



ఓల్డ్ బోయిన్‌పల్లి 262  264 అస్మత్‌పేట్ డివిజన్ల పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఆర్యవైశ్య సంఘం బోయిన్‌పల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలకు భక్తిశ్రద్ధలతో ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బాలేశం, రాము, వీరేశం, వెంకటేశం, చంద్రశేఖర్, అశోక్, శ్యాంసుందర్, హరిబాబు, నాగశెట్టి, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి శ్యాంసుందర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ క్రికెట్ ట్రోఫీలో కంటోన్మెంట్ మీడియా టీం ఘనవిజయం



**బోయిన్ పల్లి,మార్చి 18.(ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు సీహెచ్ మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో కంటోన్మెంట్ మీడియా స్పోర్ట్స్ అసోసియేషన్ జట్టు ఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కుత్బుల్లాపూర్ జట్టు 20 ఓవర్లలో 136 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యాన్ని ఛేదించిన కంటోన్మెంట్ మీడియా జట్టు 3 ఓవర్లు మిగిలి ఉండగానే 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టు విజయంలో ఓపెనర్లు ఆంధ్రజ్యోతి సుధీర్ 44 పరుగులు, దిశ వెంకట్ 26 పరుగులు చేయగా, ప్రజా జ్యోతి రమేష్ యాదవ్ అద్భుతమైన క్యాచ్ పట్టారు. కిరణ్ 42 పరుగులు చేసి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి తనయుడు, సీఎంఆర్ విద్యాసంస్థల చైర్మన్ భద్రారెడ్డి విజేతలకు ట్రోఫీతో పాటు ప్రైజ్ మనీ అందజేశారు. మ్యాచ్‌ను తిలకించిన ఆయన, కంటోన్మెంట్ మీడియా టీం కెప్టెన్ ఈటీవీ వంశీ, వైస్ కెప్టెన్ ఈనాడు సతీష్‌తో పాటు జట్టు క్రీడాకారులను అభినందించారు.

## రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి,మార్చి18.(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని నిర్వహించే ఉపవాస దీక్షలు మరియు ఇఫ్తార్ విందులు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. బుధవారం ఒకటవ వార్డు న్యూ బోయిన్‌పల్లి మేడ్చల్ బస్ స్టాప్ సమీపంలోని మిస్కిన్ షా మజీద్‌లో ముస్లిం మైనారిటీ ప్రతిని ధులు మౌలా, చోటు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు అందజేసి ఉపవాస విరమణలో భాగమయ్యారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం శుభ పరిణామమని తెలిపారు. ఇఫ్తార్ విందులు ఉపవాస విరమణకు మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, పవన్ ముదిరాజ్, టిటిడి పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ ప్రతినిధులు జంపన ప్రతాప్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి,మార్చి18.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి, కొత్త కమ్యూనిటీ హాళ్లను మంజూరు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అసెంబ్లీలో డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కమ్యూనిటీ హాళ్లకు తగిన నిధులు కేటాయించకపోవడంతో అనేక నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయని తెలిపారు. తిరుమలగిరి ప్రాంతంలోని గాంధీ కమ్యూనిటీ హాల్‌ను డంపింగ్ యార్డ్‌గా మార్చడం దురదృష్టకరమని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి ప్రజలు పెళ్లిళ్లు, పుట్టినరోజులు వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లకు వెళ్లలేక, బస్తీల్లో ఇరుకు గల్లీల్లోనే నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. కంటోన్మెంట్ ప్రాంతం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు మందగిస్తున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తగిన సహకారం అందించడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు.

**ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని:**

. అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని,
. గాంధీ కమ్యూనిటీ హాల్‌ను పునరుద్ధరించాలని,
. రెండు పెద్ద ఫంక్షన్ హాళ్లను నిర్మించాలని,
. బస్తీ ప్రాంతాల్లో కొత్త కమ్యూనిటీ హాళ్లను మంజూరు చేయాలని కోరారు.

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందన:**

ఎమ్మెల్యే ప్రశ్నకు సమాధానంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రత్యేక పరిస్థితులు కలిగి ఉండటంతో కంటోన్మెంట్ బోర్డు అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల వివరాలను ఎమ్మెల్యే ద్వారా సేకరించి, వాటి నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## గోపి నగర్ బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడాలి

### - డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చ్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భూ కబ్జాలు కాకుండా కాపాడాలని బీసీ హాస్టల్ స్థలాన్ని,ప్రభుత్వ భూమిని కాపాడి ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించిన బేరి రామచంద్ర యాదవ్ వేదిక సభ్యులు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎమ్మార్వో కి ప్రభుత్వ స్థలాలు ముఖ్యంగా బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎంఆర్ఓ డిప్యూటీ కలెక్టర్గారికి ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడి ప్రహరీ గోడ లు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి పత్రం సమర్పించడం జరిగింది. గోపి నగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణం మరియు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయటానికి ప్రయత్నం జరిగిందని దయచేసి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . కళ్యాణమండపం పేదలకు నిర్మించడానికి కార్పొరేటర్ ఎమ్మెల్యే కూడా హామీ ఇవ్వడం జరిగింది. కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ పేదలకు అనుకూలంగా ఉంటుందని విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది ముఖ్యంగా అంబేద్కర్ భవనం బీసీ హాస్టల్ మద్యన పక్కన ఖాళీ స్థలం ఉంది కమిటీ హాల్ కళ్యాణమండపం గురించి శాంక్షన్ అయినట్టు కూడా ఎమ్మెల్యే ద్వారా తెలిసింది దయచేసి ప్రహరీ గోడ నిర్మాణం చేసి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని మెమరండంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. పక్కనే స్కూల్ కూడా ఉంది ఆ స్కూల్లో పదవ తరగతి వరకు విస్తరిస్తే స్థలం కూడా అవసరం అవుతుంది. ప్రభుత్వ స్థలాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా కాకుండా కాపాడాలని పదేపదే తమరితో విన్నవించుకుంటున్నామని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బట్టు రాజు ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి రవీంద్ర చారి సుభాష్ ,రవి చారి సతీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో అండగా నిలిచిన రక్తదాత

### -28వ సారి రక్తదానం చేసిన షాపురం శ్రీకాంత్ సేవకు ప్రశంసలు

**మొయినాబాద్: మార్చ్ 18 ( ప్రజా జ్యోతి)** మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు శ్రీకాంత్ మరోసారి ఆదర్శంగా నిలిచాడు. భాస్కర్ హాస్పిటల్‌లో అత్యవసరంగా రక్తం అవసరం ఏర్పడిన వేళ, ఆయన వెంటనే స్పందించి 28వ సారి దీంజవ రక్తాన్ని దానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడాడు. ఇప్పటికే పలుమార్లు రక్తదానం చేసిన ఆయన, అవసరమైనప్పుడు ముందుకు రావడం ద్వారా సమాజానికి స్ఫూర్తిదాయకుడిగా నిలుస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆయన చేసిన ఈ సహాయం బాధిత కుటుంబానికి గొప్ప ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చే సేవ అని తెలిపారు. తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సేవలో భాగస్వాములైన స్నేహితులు, పరిచయస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగదని, ప్రతి ఆరోగ్యవంతుడు నిర్భయంగా ముందుకు రావాలని ఆయన సూచించారు. శ్రీరాముడి ఆశీర్వాదంతో తాను ఆరోగ్యంగా ఉన్నంతకాలం ఈ సేవ కొనసాగిస్తానని పేర్కొన్నారు. "జీవిస్తు రక్తదానం -- మరణిస్తు అవయవదానం చేద్దాం, ప్రాణదాతలుగా నిలుద్దాం" అనే సందేశంతో ప్రజలను చైతన్యపరుస్తూ, మరింత మంది యువత రక్తదానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ం



# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**- తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ఉండలేమంటూ స్థానికుల ఆవేదన**



**కూకట్ పల్లి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరుబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు, స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని వాపోతున్నారు. ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# పనులు చేయని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- సాంక్షన్ అయిన పనులను వెంటనే ప్రారంభించండి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**



**ఉప్పల్ మార్చి 18 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ జీఎం సంతోష్ ను వారి కార్యాలయంలో కలిసి సాంక్షన్ అయిన పనులను కాంట్రాక్టర్లతో వెంటనే ప్రారంభించాలని అదేవిధంగా సివరేజ్ నూతన పైప్ లైన్లు వేసిన వీధులలో రోడ్డు రెస్టోరేషన్ చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సాంక్షన్ అయిన పనులకు వెంటనే టెండర్లు పిలిపించి త్వరత గతిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జీఎం సంతోష్ ను కోరడం జరిగింది బీరప్ప గడ్డ ఆలయం నుండి లైబ్రరీ వరకు ఉన్న ప్రాంతంలో లో ప్రెషర్ వాటర్ సప్లై నిమెరుగు పరచాలని మధ్యాహ్నం 2 పీఎం కి వచ్చే మంచినీటిని ఉదయాన్నే వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన జీఎం సంతోష్ కుమార్ పనిచేయని కాంట్రాక్టర్లకు తప్పకుండా కఠిన చర్యలు తప్పవని, సాంక్షన్ అయిన పనులకు కూడా వెంటనే టెండర్లు పిలిపించి సకాలంలో పనులు పూర్తి అయ్యేవిధంగా అన్ని చర్యలు చేపడతామని తెలపడం జరిగింది. కార్యక్రమంలో డి ఈ సుప్రియ, ఏ ఈ కిష్టయ్య బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల రెడ్డి,కోకొండ జగన్, పండ్ల కిషన్ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్,శ్యామ్,గడ్డ బాలు , బంటి గౌడ్ , తిరుపతి యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.



# హై టెన్షన్ రోడ్డు లో నిర్మించిన శిల్ప బృందావనం గేట్లను వెంటనే తొలగించాలి

**- నిరసన చేపట్టిన శంషీగూడ ప్రజలు**



**కూకట్ పల్లి, మార్చ్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి మున్సిపల్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని శంషీ గూడ కు చెందిన ప్రజలు బుధవారం శిల్ప బృందావనం గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ప్రగతి నగర్ లోని ప్రణీత్ ఆంటీలియా తరహాలో శంషీగూడలో శిల్పా బృందావనం, సాయి హిల్స్ వాసులు కూడా రహదారిని కబ్జా చేసి గేట్లను ఏర్పాటు చేసరని ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు రోడ్డెక్కారు. ఈ శంషీ గూడా గ్రామ ప్రజలు మాట్లాడుతూ శనివారం, ఆదివారాలు వస్తే శంషీ గూడ నుండి ఎల్లమ్మబండ కు వెళ్లడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని ఆరోపించారు. శిల్ప బృందావన్ నివాసాలు అన్ని హెచ్ఎం డిఏ లేఔట్ తో ఏర్పాటుచేసి గేటెడ్ కమ్యూనిటీ అంటూ రహదారిని మూసివేసారని అన్నారు. అదేవిధంగా సాయి హిల్స్ వాసులు కూడా రోడ్డు పై గోడ నిర్మాణం చేపట్టడం పైన ఇప్పటికే డిప్యూటీ కమిషనకు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. తమకు స్పీకింగ్ ఆర్డర్లలో తోపాటు వీటిని తొలగించాలని ఆదేశాలు ఉన్న ఎవరూ పట్టించుకోకపోవడంతో హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను సైతం ఆశ్రయించి ఫిర్యాదు చేశామని తెలిపారు. వీటి పైన విచారణ జరిపి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఈ రోడ్డును ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని దీని ద్వారా మియాపూర్ నుండి వచ్చేవారు నేరుగా గాజులరామారం వెళ్లేందుకు వీలు ఉంటుందని తెలిపారు. శిల్ప బృందావన్ లో ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఆలయానికి భక్తులు రాకుండా సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ధర్మకర్తగా వ్యవహరిస్తూ ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నాడని ఆరోపించారు. లోపల ఉన్న పార్కును సైతం అభివృద్ధి చేసి కాలనీవాసులు అందరికీ ఉపయోగపడేలా చూడాలని అన్నారు. గేట్లు ఏర్పాటుచేసి లోపల జరిగే తతంగం పైన ప్రభుత్వం విచారణ చేపట్టి వీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దార్గుపల్లి గోపాల్, దార్గుపల్లి సురేందర్, సుధాకర్, ప్రభాకర్, శ్యామ్ రావు, లింగం, కె.సత్యనారాయణ, భీమ్ రావు , గణేష్, కృష్ణ, జె. ప్రభాకర్, ఎం.దర్శన్, డి ప్రభాకర్, ఎం.రమేష్, కె పోచయ్య, జె.కిరణ్, కె రవి అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో స్టే ఉండగా భూములు ఎలా సేకరిస్తారు.?

**నిరాహార దీక్షలో ఘంటాపదంగా ప్రశ్నించిన రైతులు**

**రెండో రోజు కొనసాగిన రైతుల నిరాహార దీక్ష**



**యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):** నాడు ఫార్మాసిటీ నేడు ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంత భూసేకరణతో ప్రభుత్వం రైతులని ఇబ్బందులకు గురి చేస్తోందని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములు ఇచ్చేది లేదని మర్లకుంట తండాలో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. పలువురు రైతులు మాట్లాడుతూ ఓవైపు కోర్టులో స్టే ఉండగా రోడ్డు కోసం భూములు ఎలా సేకరిస్తారని రైతులు అధికారుల్ని ఘంటాపథంగా ప్రశ్నించారు. జీవనోపాధికి అనువుగా ఉన్న భూముల్ని సేకరిస్తే తమ జీవనోపాధి ఏం కావాలని రైతులు అధికారులని ప్రశ్నిస్తున్నారు. అధికారులు తమ భూముల వైపు రావద్దని తేల్చి చెప్పారు. ప్రభుత్వం రైతును రాజు చేస్తామని చెబుతున్నా అది ఆచరణలో ఎక్కడ కనబడకపోగా బలవంతంగా భూములు గుంజుకోవడం చూస్తుంటే రైతుల పట్ల ఉన్న ప్రేమ ఎలాంటిదో స్పష్టమవుతుందన్నారు. పట్టా భూముల్ని నిషేధిత జాబితా నుంచి తొలగించి ఆన్లైన్లో నమోదు చేసి తద్వారా రైతు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అధికారులు దిగివచ్చి సమస్య పరిష్కరించే వరకు దీక్ష విరమించేది లేదని రైతులంతా స్పష్టం చేశారు. కురుమిద్ద సర్పంచ్ శ్రీవిద్య శ్రీ రాములు పలువురు వార్డు సభ్యులు, పలువురు నాయకులు రైతుల దీక్షకు మద్దతు తెలిపారు.

# రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ ఓల్డ్ విలేజ్ దేవేందర్ నగర్ కమ్యూనిటీ హాల్ కే టీ ఆర్ నగర్ లోఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.బుధువారం ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాల పంపిణీకి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలోనయీం భాయ్ మక్దూం భాయ్, అస్లాం భాయ్, ఆసిఫ్, మోషిన్, అతిఫ్, వహీద్, అమ్జాద్, ఉపేందర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,మదన్ గౌడ్, భాస్కర్ , అలీమ్,ఇబ్రహీం, జానీ,ఖు= నగర్ కాలనీ వాసులుకాజా పాషా, షరీఫ్ అలీ, ఫయాజ్, అయ్యా,కాజా భాయ్ ,గౌస్ భాయ్ భాషా భాయ్, రేష్మ ,రజియా, నజీర్, మాజిత్, ముజ్జు రాధమ్మ రేణుక,కాలనీ ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి,నాగరాజు,తులసి రెడ్డి తిక్కారెడ్డి, ముజ్జు మజీద్ జనార్ధన్ రెడ్డి దేవేంద్ర నగర్ కాలనీవాసులుఖాఖ అలీమ్, సోహర్ లతా, సలీం, పూలమ్మ, జహంగీర్ బీ,మరియు మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## రామంతపూర్ గాంధీ నగర్ లో మస్జీద్ ఈ ఉస్మాన్ లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలోమొహమ్మద్ రఫీక్ కు సన్మానం



**ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి** రామంతపూర్ గాంధీ నగర్ లో ని మస్జీద్ ఈ ఉస్మాన్ కు కమిటీ సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాల్లో తమకు సహకరించాలని రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ను కోరారు ఈ సందర్భంగా మాజీద్ కమిటీ సభ్యులు రఫిక్ కు పూల మాలతో శాలువాతో సత్కరించడం జరిగింది రఫిక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలన్నీ ప్రతి ఒక్క పేదవారికి అందే విధంగా ఫహీమ్ ఖురేషి ఉప్పల్ ఇంచార్జ్ మదమల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులందరికీ అందేలా చేస్తా అని తెలియజేశారు

## పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సేవే లక్ష్యం

### - బిజెపి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్

### - కృష్ణ గౌడ్ ను సన్మానించిన న్యాయవాదులు



**చేవెళ్ల మార్చి 18(ప్రజా జ్యోతి):** బీజేపీ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గౌండ్ల కృష్ణ గౌడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఇటీవల పదవి చేపట్టిన ఆయనను బుధవారం చేవెళ్ల న్యాయవాదులు స్థానిక కోర్టు ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసిన న్యాయవాదులు, కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు న్యాయం చేకూరేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతం, సామాజిక సేవలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేయడమే తన ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శివాలయములో పాల్గొన మాస అమావాస్య సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు



**ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి** శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లో పాల్గుణ మాస అమావాస్య సందర్బంగా అమ్మవారి విశేష పూజలు పడి అన్న ప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంత చారి,బిక్షపతి, రాజగోపాల చారి, పవన్,చోల్లేటి శ్రీనివాస్ శ్రీధర్ మందుముల అంజిరెడ్డి,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,బజార్ జగనాథ్ గౌడ్,కృష్ణరెడ్డి,గౌంది ప్రశాంత్ రెడ్డి గౌతమ్ జగన్ నర్సింహా రెడ్డి శేఖర్ రవి శ్రీనివాస్ గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్ మహేష్ జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్ వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,నవీన్ గౌడ్ రాజు సందీప్ మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్ పవన్ కుమార్,భవాని శంకర్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### -ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు

### - పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరుతూ శంషాబాద్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ధర్నా

### - పాల్గొన్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు



**రాజేంద్రనగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లో వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ శంషాబాద్ కన్వీనర్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులకు కలిసి భారీ ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ బెంగళూర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఏబీవీపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలని పెండింగ్లో ఉన్న తొమ్మిది వేల ఐదు వందల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ నివేదిక తిరస్కరించాలని పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగంపై ప్రత్యేక చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఒక రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉంటుందని విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియమకం లేకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి అన్నారు. అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

**శంషాబాద్ ఏబీపీ కన్వీనర్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ**

రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్కాలర్షిప్ ఫ్లీజ్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యతాన్ని స్పష్టం చేశారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు ఫీజులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ కళామంచి నేషనల్ కో కన్వీనర్ మణికంఠ, రాష్ట్ర కార్య సమితి సభ్యుడు భరత్, రాష్ట్ర ఎస్ ఎఫ్ ఎస్ కో కన్వీనర్ మనీష్, సిటి రాష్ట్ర కళామంచి విజయ్, తిరుపతి, క్రిష్ శ్యామ్, వేణుగోపాల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాష

### రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంజయ్య

### మండల బిజెపి అధ్యక్షులు విజయ్ ఆధ్వర్యంలో వినతి

### ఆర్ఐకి వినతి పత్రం అందజేసిన బిజెపి శ్రేణులు



**యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):** మండల బీజేపీ అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేసి ఆర్ఐ మురళి కృష్ణకు వినతిపత్రం అందజేశారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు అవుతున్న ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యిందన్నారు. రైతు భరోసా, పింఛన్లు, నిరుద్యోగ భృతి, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, మహిళలలకు భరోసా, డబల్ బెడ్రూం ఇండ్లు తదితర హామీలు ఇచ్చి ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో ఆమలు చేయలేదని చేతగాక పోతే వెంటనే గద్దె దిగాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండా మధుకర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగిని యాదయ్య, ఆంబోజి జగదీశ్ యాదవ్, గోగికర్ రమేష్, డెరంగుల రాజు, తాంద్ర రవీందర్, బిజెపి సర్పంచ్ లు ఆంబోజి రమేష్, బాలరాజు, రాయకంటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ప్లస్ స్మార్ట్ఫోన్ "బ్రాండ్ అంబాసిడర్ పవర్ హిట్టర్ ఇషాన్ కిషన్




**సోమాజిగూడ,మార్చి18(ప్రజాజ్యోతి) :** ఏఐ ప్లస్ స్మార్ట్ఫోన్, భారత క్రికెటర్ ఇషాన్ కిషన్తో ప్రత్యేక బ్రాండ్ భాగస్వామ్యాన్ని ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నాలజీలో ఎలాంటి రాజీ పడని బ్రాండ్, తన ఆటలో ఎప్పుడూ పరిమితులను అంగీకరించని ఆటగాడితో కలవడం ద్వారా ఈ భాగస్వామ్యం ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. ఈ భాగస్వామ్యం ఒకే భావజాలాన్ని ప్రతిబింబిస్తుంది --- ఆశయాలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదు. ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ తన గుర్తింపును ఆధునిక టెక్నాలజీ, అద్భుతమైన పనితీరు, ఆకర్షణీయమైన డిజైన్తో నిర్మించుకుంది. ముఖ్యంగా, ప్రీమియం ధరల అడ్డంకి లేకుండా వినియోగదారులకు అత్యుత్తమ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఏఐం స్మార్ట్ఫోన్ సీఈఓ మరియు నెక్స్ట్ క్వాంటమ్ షిఫ్ట్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మాధవ్ శేథ్ మాట ్లాడుతూ "ఇషాన్ కిషన్ మా బ్రాండ్ విలువలను ప్రతిబింబించే వ్యక్తి. ఆయన తనపై నమ్మకంతో ముందుకు సాగి, తన ప్రతిభతో తన స్థానం సంపాదించుకున్నాడు. అదే స్ఫూ ర్తిని మేము కూడా ప్రతిపాదిస్తున్నాము. టెక్నాలజీ కూడా ఆ లక్ష్యాన్ని చేరుకునేలా ఉండాలి. మా నోవా సిరీస్ ప్రారంభానికి సిద్ధమవుతుందన్నారు. ఈ భాగస్వామ్యంతో ఇషాన్ కిషన్ రాబోయే నెలల్లో ఏఐప్లస్ స్మార్ట్ఫోన్ ప్రచార కార్యక్రమాలు మరియు బ్రాండ్ కార్యక్రమాల్లో కనిపించనున్నారు. అభిమానులు ప్రత్యేకమైన క్రికెట్ వెనుక కథలు, ఎక్స్క్లూజివ్ కంటెంట్ను కూడా చూడవచ్చు. ఇవన్నీ ఏఐప్లస్ స్మార్ట్ఫోన్ పరికరాలతో రూపొం దించబడతాయన్నారు. త్వరలో విడుదల కానున్న నోవా సిరీస్ తో ఏఐప్లస్ స్మార్ట్ఫోన్ తన ఉత్పత్తి ప్రయాణంలో మరో ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి భారీ ధర్నా





**రాజేంద్రనగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములుకు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని రెండు ఏళ్లు గడుస్తున్నా నేటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని తక్షణమే 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్ల పెంపు, కల్యాణలక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో ఓటు వేసిన ప్రజలు ప్రభుత్వ పనితీరుపై నిరాశ వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసి ప్రజాసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్, మల్లారెడ్డి, బొక్క బాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కోరని సదానంద్, అడికె రాజు, సాబాద విజయ్ కుమార్, సందీప్ ముదిరాజ్, గోదా పాండు యాదవ్, సదాల రాజశేఖర్ రెడ్డి, వినయ్ రెడ్డి, సంతోష్ గౌడ్, రావుల భాస్కర్, మన్మోహన్ రెడ్డి, సరిత రెడ్డి, అడికే జనార్దన్, సులిగే వెంకటేష్, కవిత, రాకేష్ గౌడ్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాలను త్వరగా తొలగించాలి
- రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మంద మకరందం
- అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో పారిశుద్ధ పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ మంద మకరందం





**రాజేంద్రనగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి)** పారిశుద్ధ్యంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మంద మకరందం హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించేందుకు జోనల్ కమిషనర్ మంద మకరందు పర్యటించారు. ఈ పర్యటనలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డీఈఈ తిరుపతి, ఏఈఈ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) ఆశిష్ తివారి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పరిధిలోని ముఖ్య ప్రాంతాలను పరిశీలిస్తూ, అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులను జోనల్ కమిషనర్ సమీక్షించారు. ప్రతిరోజూ ఎలాంటి విరామం లేకుండా క్రమం తప్పకుండా వీధి ఊడ్చివేత మరియు ఇతర పారిశుద్ధ్య కార్యకలాపాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్‌పై పరిశుభ్రతను కచ్చితంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాలను తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు, తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రవాణా సౌలభ్యం మెరుగుపడుతుంది. అదనంగా, పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు పెంచాలని, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచుతూ, పబ్లిక్ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్తాపూర్ సర్కిల్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని జోనల్ కమిషనర్ పేర్కొంటూ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి

**ఈద్ ముబారక్ కిట్లను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ ముబారక్ కిట్లను ఆయన బుధవారం బేగంపేట ప్రకాష్ నగర్ లోని ముస్లిం మహిళలకు అందజేశారు. వారికి రంజాన్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ముస్లిమ్స్ కోసం ప్రభుత్వం ప్రకటించిన పథకాలను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి



సాధించాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పర్వేజ్, నరేష్ ,అలీ, రమాదేవి, తోచర్, జాన్, సుజిత్ గౌడ్, అరుణ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్ వేలం..పోటీ చప్పగా!

- మునిసిపాలిటీకి అదనపు ఆదాయం



**చేవెళ్ల, మార్చి 18 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మునిసిపల్ కార్యాలయ ఆవరణలో తై బజార్ నిర్వహణ హక్కుల కోసం బుధవారం నిర్వహించిన బహిరంగ వేలం ఉత్సాహం కంటే ఊహించని నిశ్శబ్దంతో సాగింది. పోటీ పరిమితంగానే కనిపించినప్పటికీ, మునిసిపాలిటీ ఖజానాకు మాత్రం ఆశాజనకమైన పెరుగుదల కనిపించింది. మునిసిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కమిషనర్ వెంకటేశం పర్యవేక్షణలో జరిగిన ఈ వేలంలో కేవలం ఇద్దరు మాత్రమే బరిలో నిలిచారు. డి. శ్రీనివాసరెడ్డి రూ.12,36,500కు 2026-27 ఆర్థిక సంవత్సరానికి హక్కులు దక్కించుకోగా, బి. శివశంకర్ పోటీలో నిలిచినా తుదికి వెనుకబడ్డారు. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో రూ.11,20,000కు దక్కిన హక్కులు ఈసారి రూ.1,16,500 అదనంగా రావడం మునిసిపాలిటీకి ఊరటనిచ్చింది. పోటీ తక్కువైనా ఆదాయం పెరగడం అధికారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ నరేందర్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన

**పాల్గొన్న సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్**

**ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వినితాదేవి**

**గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసలు**



**యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో బుధవారం మేడిపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ సంపత్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వినితాదేవి పాల్గొన్నారు. ప్రణాళికలో తల్లులకు పిల్లల బరువులు, ఎత్తులు ఇతర అంశాలను వివరించారు. బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్లే తల్లులు గర్భిణీలు ఆరోగ్యవంతగా ఉంటారని చెప్పారు. బాల్య వివాహాలను నియంత్రణకై 1098, 181, 100 నెంబర్లకు సమాచారం అందించాలని చెప్పారు. అంగన్వాడి లెవెల్ మానిటరింగ్, అండ్ సపోర్టివ్ కమిటీ బాధ్యతలు గురించి చెప్పారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మాధవి, జ్యోతి, సూపర్వైజర్ తులసి, టీచర్లు రాజ్యలక్ష్మి, సవిత, విజయ, మంజుల విశ్రాంత ఉద్యోగి పాపిరెడ్డి, తల్లులు గర్భిణీలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 18(ప్రజా జ్యోతి )** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 126 - జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన నలుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు డివిజన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్ష, నాయకుల చేతుల మీదుగా సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నిరుపేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్సకోసం ఎదురుచూస్తున్న ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారుల వివరాలు. రూ. 50,000/ - ఎనుముల ఆదిలక్ష్మిరూ. 75,000/ - యెన్నం భారతమ్మ రూ. 2.00 లక్షలు - బోనం రామ సుబ్బారావురూ. 75.000/ - కమ్మరి గౌతమిఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు మెట్ల శ్రీను, సయ్యద్ సాజీద్, ముంతాజ్ అలీ, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ చేవెళ్ల లక్ష్యం..

**- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి**

**- తెల్లవారుజామునే వీధుల్లోకి ప్రజాప్రతినిధులు!**





**చేవెళ్ల, మార్చి 18 (ప్రజా జ్యోతి):** స్వచ్ఛ చేవెళ్ల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి అన్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చేవెళ్ల మునిసిపాలిటీ "99 రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం"ను బుధవారం తెల్లవారుజామునే చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి నేతృత్వంలో మునిసిపల్ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలోకి దిగి స్వచ్ఛత పనులు చేపట్టారు.మునిసిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశం, వైస్ చైర్‌పర్సన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, కృష్ణ నాయక్‌లతో కలిసి 11, 17 వ వార్డులైన ఇబ్రహీంపల్లి, రంగారెడ్డి కాలనీల్లో ఉదయం 6 గంటల నుంచే పర్యటించారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను స్థానికులతో కలిసి తొలగిస్తూ శ్రమదానం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది చురుకుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. ఎంఆర్ఓ కార్యాలయం, చేవెళ్ల కోర్టు పరిసరాల్లో కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాపాలనలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల గడపదాకా చేరేలా కృషి చేయాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఆయా వార్డు కౌన్సిలర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి,కృష్ణ నాయక్ మాట్లాడుతూ..వార్డులలో డ్రైనేజీ, రోడ్ల శుభ్రత, నీటి సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్తను తడి, పొడి గా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు బాల్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, నాయకులు స్వామి గౌడ్, జగన్ గౌడ్, శివకుమార్ గౌడ్, కలీమ్, ఖదీర్, లియకత్ పాల్గొన్నారు.

## దావత్-ఏ-ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులుకాంగ్రెస్‌సీనియర్‌నాయకుడుకూనశ్రీశైలంగౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 18(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రంగారెడ్డి నగర్ డివి జన్లలో గల గాంధీ నగర్ మజీద్ వద్ద ఉన్నటువంటి (స్కైటన్ ఫంక్షన్ హాల్) లో మహమ్మద్ షాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదనీ, మతసామరస్యం, ఐక్యత సోదర భావానికి చిహ్నం అని, సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని మైనార్టీ వర్గాలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతర మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు... ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మహమ్మద్ షాకీర్ ను శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు...

# తెలంగాణలో టీజీబీ ప్రధాన కార్యాలయ శంకుస్థాపన, వరంగల్‌లో సీఎస్ఆర్ కార్యక్రమాలతో ఎస్బీఐ ఛైర్మన్ ద్వంద్వ మైలురాయిని సాధించారు

**"బ్యాంకింగ్ పట్ల ఎస్బీఐ దృక్పథం కేవలం ఆర్థిక సేవలకు మాత్రమే పరిమితం కాదు, దీర్ఘకాలిక సామాజిక పరివర్తనను సాధించడం కూడా దీని లక్ష్యం"**
**- ఛైర్మన్, సిఎస్ సెట్టి**
**బ్యాంక్ యొక్క కీలక సీఎస్ఆర్ ప్రాధాన్యతా రంగాలను ఎస్బీఐ ఛైర్మన్ వివరించారు: ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పీహెచ్‌సీ) మెరుగుపరచడం, మరియు రుతుస్రావ పరిశుభ్రతను ప్రోత్సహించడం**





**హైదరాబాద్/వరంగల్, మార్చి 15, 2026:** దేశంలోనే అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), తన ఛైర్మన్ శ్రీ చల్లా శ్రీనివాసులు సెట్టి నేతృత్వంలో రెండు కీలక కార్యక్రమాలతో తెలంగాణ వృద్ధి, అభివృద్ధికి తన నిబద్ధతను కొనసాగిస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ భాగయత్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) కొత్త ప్రధాన కార్యాలయ భవనానికి ఛైర్మన్ శంకుస్థాపన చేయడంతో పాటు, వరంగల్‌లో ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. తద్వారా ఆర్థిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు సమాజంపై ప్రభావం చూపడంపై ఎస్బీఐకి ఉన్న ద్వంద్వ దృష్టిని ఆయన పునరుద్ఘాటించారు.ఎస్‌బిఐ ప్రాయోజిత 9 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒకటి. 2025 డిసెంబర్ 31 నాటికి, ?34,659 కోట్ల డిపాజిట్లు మరియు ?45,008 కోట్ల అడ్వాన్సులతో కూడిన ?79,667 కోట్ల మొత్తం వ్యాపారంతో, ఈ బ్యాంక్ దేశంలోనే అగ్రగామి మరియు అత్యంత లాభదాయకమైన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో ఒకటిగా అవతరించింది. ఈ బ్యాంక్ 933 శాఖల నెట్‌వర్క్ ద్వారా తెలంగాణలోని గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో 90 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలు అందిస్తోంది.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కొత్త ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం, బ్యాంక్ పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో మరియు తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్న దాని కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడంలో ఒక కీలకమైన ముందడుగు. ఈ కార్యక్రమానికి ఎస్‌బిఐ ఎండి శ్రీ అశ్విని కుమార్ తెవారీ, ఆర్‌బిఐ హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ చిన్మోయ్ కుమార్, నాబార్డ్ తెలంగాణ ఆర్ఓ సిజిఎం శ్రీ ఉదయ భాస్కర్, ఎస్‌బిఐ కార్పొరేట్ సెంటర్ సిజిఎం శ్రీ అతుల్ శ్రీవాస్తవ, ఎల్‌హెచ్ఓ హైదరాబాద్ సిజిఎం శ్రీ రాధాకృష్ణన్ ఎస్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఆర్థిక) శ్రీ రాయి రవి, బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సభ్యులు మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.సమ్మిళిత అభివృద్ధి పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, ఎస్‌బిఐ తన వరంగల్ పరిపాలనా కార్యాలయంలో కీలకమైన సిఎస్ఆర్ కార్యక్రమాలను ప్రకటించింది. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల మౌలిక సదుపాయాల సమగ్ర అభివృద్ధి కోసం సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్‌కు రూ. 75 లక్షల గ్రాంటును, మరియు వయోవృద్ధుల జీవన నాణ్యత, భద్రత, సౌకర్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో కీలక పునరుద్ధరణ కోసం సహృదయ వృద్ధాశ్రమానికి రూ. 17.5 లక్షల గ్రాంటును బ్యాంక్ అందజేసింది.సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, అర్థవంతమైన సామాజిక ప్రభావాన్ని సాధించడంలో ఎస్‌బిఐ యొక్క పాన్-ఇండియా సిఎస్ఆర్ కార్యకలాపాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను శ్రీ చల్లా శ్రీనివాసులు శెట్టి నొక్కి చెప్పారు.బ్యాంకు యొక్క ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత ( ప్రాధాన్యతా రంగాలను వివరించారు: ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మెరుగుపరచడం, మరియు రుతుస్రావ పరిశుభ్రతను ప్రోత్సహించడం.సామాజిక బాధ్యత మరియు ఆర్థిక సమ్మిళితం పట్ల ఎస్‌బిఐకి ఉన్న బలమైన నిబద్ధతను శ్రీ శెట్టి పునరుద్ఘాటించారు. వెనుకబడిన వర్గాలకు మద్దతు ఇవ్వడం ఎస్‌బిఐ లక్ష్యంలో అంతర్భాగంగా ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు.డిజిటల్ ఆవిష్కరణలు, వినియోగదారుల-కేంద్రీకృత సేవలు, మరియు లోతైన గ్రామీణ విస్తరణ ద్వారా ఎస్‌బిఐ తెలంగాణలో తన ఉనికిని విస్తరిస్తూనే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 1,337 శాఖలతో, వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, మరియు స్వయం సహాయక బృందాలకు ప్రత్యేక మద్దతు ఇవ్వడం ద్వారా ఈ బ్యాంకు చివరి మైలు అనుసంధానాన్ని బలోపేతం చేస్తోంది. ఈ ప్రయత్నాలు తెలంగాణలో పటిష్టమైన ఆర్థిక మౌలిక సదుపాయాలను నిర్మించడానికి మరియు సమ్మిళిత, సుస్థిర వృద్ధిని పెంపొందించడానికి ఎస్‌బిఐకి ఉన్న నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురించి:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆస్తులు, డిపాజిట్లు, శాఖలు, వినియోగదారులు మరియు ఉద్యోగుల పరంగా అతిపెద్ద వాణిజ్య బ్యాంకు. ఇది దేశంలోనే అతిపెద్ద గృహ రుణ సంస్థలలో ఒకటి. ఇది ఇప్పటివరకు సుమారు 30 లక్షల భారతీయ కుటుంబాల గృహ కొనుగోలు కలలను నెరవేర్చింది. ఈ బ్యాంకు యొక్క గృహ రుణ పోర్ట్‌ఫోలియో 9 లక్షల కోట్ల రూపాయలను దాటింది. 31 డిసెంబర్ 2025 నాటికి, ఈ బ్యాంకు ? 57 లక్షల కోట్లకు పైగా డిపాజిట్ బేస్‌ను, 39.13% నిష్పత్తిని మరియు 46.8 లక్షల కోట్లకు పైగా అడ్వాన్సులను కలిగి ఉంది. న్యూస్‌వీక్ ద్వారా ప్రపంచంలో 4వ అత్యంత విశ్వసనీయమైన బ్యాంకుగా ర్యాంక్ పొందిన , గృహ రుణాలలో 27.9% మరియు వాహన రుణాలలో 19.2% మార్కెట్ వాటాను కలిగి ఉంది. భారతదేశంలో 23,125 శాఖలు, 63,000 ఔవీలతో అతిపెద్ద నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, అలాగే 79,630కి పైగా దీజ అవుట్‌లెట్‌లను కలిగి ఉంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే కస్టమర్ల సంఖ్య 14.8 కోట్లుగా ఉంది. యొక్క డిజిటల్ వ్యూహం సరైన మార్గంలో ఉండటంతో, ‾26 యొక్క 3లో కొత్త పొదుపు ఖాతాలలో 68% ఇంటిగ్రేటెడ్ డిజిటల్ మరియు లైఫ్‌స్టైల్ ప్లాట్‌ఫామ్ అయిన‾ాచీూ ద్వారా తెరవబడ్డాయి. 9.6 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న డిసెంబర్ 2025) 3 కోట్ల కొత్త‾ాచీూ రిజిస్ట్రేషన్లను చూసింది. డిజిటల్ రుణాల విషయానికి వస్తే, 26 మూడవ త్రైమాసికంలో (ఉ3), బ్యాంక్ ' ద్వారా రూ. 1,673 కోట్ల విలువైన ముందస్తు ఆమోదం పొందిన వ్యక్తిగత రుణాలను పంపిణీ చేసింది. 2025 డిసెంబర్ 31 నాటికి, లో 24 మిలియన్లు, ఎలో 3.5 మిలియన్లు, లో 4.7 మిలియన్లు మరియు‾శీబుబఎవలో 12.5 మిలియన్ల మంది అనుచరులు ఉన్నారు. ఎ మరియు శ వేదికలపై ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది అనుచరులను కలిగిన బ్యాంక్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిలిచింది.

# కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం గొప్పతనం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ మార్చ్ 18(ప్రజా జ్యోతి )** దుండిగల్ మండలం దుండిగల్ గ్రామస్తులు సుమారు 20 మంది భారత కమ్యూనిస్టు పార్టీలో నేడు దుండిగల్ లోని సిపిఐ పార్టీ స్థలం వద్ద సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని వారికి సభ్యత్వం ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల్గా గత పది సంవత్సరాలనుండి కార్మికులు సంఘం లో ఉండీ కార్మికుల సమస్యల కోసం సిపిఐ కృషి చెయ్యడం వల్ల,వారికోసం నిత్యం నిస్వార్ధంగా నిజాయితీగా పనిచెయ్యడం వల్ల నేడు వారందరు సిపిఐ లో చేరడం ప్రజలు సిపిఐ వైపు చూస్తున్నారు అనేదానికి నిదర్శనమని అన్నారు. సిపిఐ పార్టీలో చేరడం వల్ల ఎలాంటి డబ్బులు రావని,సంపాదన ఉండదని కానీ ప్రజల కోసం పనిచెయ్యడం ద్వారా సమాజంలో మంచి మనిషిగా గుర్తింపు పొందుతారని అన్నారు. డబ్బులు మద్యం భోజనాలు లాంటి ప్రలోబాలకు సిపిఐ గురి చెయ్యదని తెలిసినప్పటికి పార్టీలో చేరడం గొప్ప విషయమని కావున సిపిఐ కార్యకర్తలుగా నిజాయితీ గా ఉంటుంది ప్రజా సమస్యల కోసం పనిచెయ్యాలని కోరారు. రానున్న రోజుల్లో మరింత



విస్తృత పర్చుడానికి కృషిచేయ్యాలని కోరారు ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్,శ్రీనివాస్ లు కూడా అతిథులుగా పాల్గొని చేరినవారికి సభ్యత్వ కార్డులు ఇచ్చి వారికీ స్వాగతం పల్కడం జరిగింది. సిపిఐ దుండిగల్ నాయకులు స్వామీ,మల్లేష్,వెంకటేష్, యాదగిరి,అన్సారీ ,రాజు,చిత్తరీ,నర్సింహా ,శంకర్,ఆంజనేయులు,పోచయ్య,సత్యనారాయణ,దుర్గాప్రసాద్,మహేష్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గంగా అవెన్యూ ప్రాంతంలో నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలపై మైనంపల్లి హనుమంతరావు సమీక్ష





**అల్వాల్ మార్చ్18 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ గంగా అవెన్యూ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న నీటి నిల్వలు, మురుగు నీటి సమస్యలపై మాజీ మంత్రి మైనంపల్లి హనుమంతరావు బుధవారం అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక కాలనీల ప్రజల వినతితో ఆయన ఈ పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వీజుూ కాలనీ, కాశీపురం, శ్రీనివాసికా కాలనీ, గంగా అవెన్యూ ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించారు. పలు కాలనీల్లో వర్షపు నీటి కాలువలు (స్టార్మ్ వాటర్ డ్రైన్స్), బాక్స్ డ్రైన్లు లేకపోవడం, అలాగే పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పైప్‌లైన్ పనుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా గంగా అవెన్యూ లోని లోతట్టు ప్రాంతాలు, క్వారీ గుంతల్లో భారీగా నీరు నిల్వ ఉండటం వల్ల పరిస్థితి మరింత దిగజారిందని స్థానికులు వివరించారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు మైనంపల్లి హనుమంతరావు, ఎంఎంసీ కమిషనర్ విజయ కృష్ణ రెడ్డి, ఐఏఎస్, అలాగే మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గణ్వార్, ఐఏఎస్‌లతో ఫోన్ ద్వారా మాట్లాడి పెండింగ్ పనులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో వాటర్ బోర్డు జీఎం సునీల్, డీసీ భోగేశ్వర్లు, జీహెచ్ఎంసీ ఈఈ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, డీఈ ప్రశాంత్, డీజీఎం సంభయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు జోసెఫ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రెహ్మాన్, అంజనేయులు, మహిపాల్ రెడ్డి, మన్మథ రెడ్డి, సుమన్ రెడ్డి, రజని, లక్ష్మీ ప్రసన్న తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డూ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్, స్వామి, సహదేవ్, దిలీప్, సందీప్ రెడ్డి, సంపత్ యాదవ్, సుదర్శన్, మన్మోహన్, వెంకటేష్, రఘు, నర్సింగ్, నవీన్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## బోలారం రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్ -- ఎస్ఆర్సి, ఎన్డీఆర్ఎఫ్ సంయుక్త రక్షణ చర్యలు



**అల్వాల్ మార్చ్18 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ బొల్లారం రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. అనూహ్య ఘటన కారణంగా రైల్వే బోగీల్లో సుమారు 24 మంది ప్రయాణికులు చిక్కుకున్నట్లు సమాచారం అందడంతో వెంటనే ప్రమాద సహాయక రైలు ( ఏ ఆర్ టి ) బృందం అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు ప్రారంభించింది. అదే సమయంలో రైల్వే ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ద్వారా జాతీయ విపత్తు స్పందన దళం ( ఎన్ డి ఆర్ ఎఫ్ )కు సమాచారం అందించగా, ఆ బృందం కూడా ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొంది. ఇరు బృందాలు సమన్వయంతో ప్రత్యేక పరికరాల సహాయంతో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చాయి. అయితే, ఈ ఘటన నిజమైన ప్రమాదం కాదని, దక్షిణ మధ్య రైల్వే ( ఎస్ సి ఆర్ ) మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన పూర్తి స్థాయి సాంకేతిక మాక్ డ్రిల్ అని అధికారులు వెల్లడించారు. ఈ మాక్ డ్రిల్‌ను అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది ప్రతిస్పందన సామర్థ్యం, అప్రమత్తతను పరీక్షించేందుకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఎస్ఆర్సి సిబ్బందితో పాటు రీజినల్ రెస్పాన్స్ సెంటర్ ( ఆర్ ఆర్ సి ) హైదరాబాద్‌కు చెందిన 25 మంది, 10వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం (డిప్యూటీ కమాండెంట్ ధమోదర్ సింగ్ ఆధ్వర్యంలో), హైడ్రా బృందం (8 మంది), ఫైర్ బ్రిగేడ్ (11 మంది), అలాగే రైల్వే ఏ ఆర్ టి , ౹ూూూ=వీఎ బృందాలు పాల్గొన్నారు. ఉదయం 9:50 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కోచ్ కిటికీల రాడ్లు, ఫ్రేమ్‌లను కట్ చేయడానికి కాంబి టూల్స్, కట్టర్లు వంటి ఆధునిక పరికరాల వినియోగాన్ని ప్రదర్శించారు. వీటి సహాయంతో గాయపడిన వారిని సులభంగా బయటకు తరలించే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించా?

# మైనార్టీలకు అండగా ప్రభుత్వం

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
### - రంజాన్ కిట్ల పంపిణీ



**చేవెళ్ల మార్చి 18 (ప్రజా జ్యోతి):** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆయన పాల్గొని లబ్ధిదారులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసం సహనం, దానం, ప్రేమ, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందులో మైనార్టీ సోదరులతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్ర కాలంలో సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, చేవెళ్ల నియోజకవర్గంలో విద్య, ఉపాధి, ఆరోగ్యం తదితర రంగాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ మైనార్టీ సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## సమస్యలు పరిష్కరించాలని వినతి



**చేవెళ్ల మార్చి 18 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు కోరారు. బుధవారం చేవెళ్ల ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమస్యలు, ఆదాయ, కుల, నివాస ధృవపత్రాల జారీ ఆలస్యమవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో లోపాలు ఉన్నాయని, అర్హులకు లబ్ది సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ హామీలను అమలు చేసి, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ గౌడ్, కుమార్ గౌడ్, రిషికేష్ గౌడ్, కార్యదర్శి మహేందర్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, జై శంకర్ గౌడ్, రామచంద్రయ్య, శంకర్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా మక్కల నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు

### - మక్కల నర్సింగ్ రావుకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**బోయిన్ పల్లి,మార్చి 18. (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం హాస్మత్ పేట్ ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ మక్కల నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మక్కల నర్సింగ్ రావుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్, మాజీ బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్ తదితర ప్రముఖులు పాల్గొని మక్కల నర్సింగ్ రావును అభినందించారు.

## స్మశాన వాటికలో విద్యుత్ స్తంభాలను తొలగించాలి

### ఏడీఈ సీతారాంకు వినతిపత్రం అందజేత
### స్తంభాలు తొలగించకపోతే పిఎస్ లో ఫిర్యాదు చేస్తాం
### విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



**యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):** స్మశాన వాటికలో నాటిన విద్యుత్ స్తంభాలను తొలగించకపోతే ఆందోళనకు దిగుతామని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య చెప్పారు. బుధవారం నందివనపర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాళ్ల జంగయ్య ఇతరులు ఏడిఈ సీతారాంను కలిసి వినతి పత్రం అందజేశారు. నంది వనపర్తి మాదిగ స్మశాన వాటికలో విద్యుత్ అధికారులు ఏ సమాచారం ఇవ్వకుండా తమ పూర్వీకుల సమాధులపై విద్యుత్ స్తంభాలు నాటారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు నాటిన అధికారులపై చర్యలు తీసుకుని స్తంభాలను తొలగించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించకపోతే విద్యుత్ అధికారులపై పీఎస్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. స్పందించిన ఏడీఈ త్వరలోనే ఏఈకి సమాచారం అందించి స్తంభాలు తొలగిస్తామని హామీ ఇచ్చారు. వినతి అందజేసిన వారిలో పలువురు ఉన్నారు.

# హిందూ ధర్మంపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు...

**బీజేపీ ఆగ్రహం**

**వేద పండితులపై విమర్శలు ఖండనీయం... అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగించారని విమర్శలు**



**అల్వాల్ మార్చ్ 18 (ప్రజా జ్యోతి)**తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. హిందూ ధర్మం, వేద పండితులపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, అవి రాజ్యాంగ విలువలకు వి ం ు ద్ధ వ ు ని ఆరోపించారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ, బి .ఆర్ అంబేద్కర్ గారి ఆలోచనలకు విరుద్ధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన అవకాశాలతో ప్రజాప్రతినిధిగా ఎన్నికై, అదే రాజ్యాంగాన్ని అవమానించే విధంగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులకు కాంగ్రెస్ నాయకులే బాధ్యత వహించాలని వారు ఆరోపించారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులను పక్కనపెట్టి, ఇతర వ్యాపారాలపై దృష్టి పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. హిందూ సమాజాన్ని అవమానించడం, దళితులకు అన్యాయం చేయడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఇటువంటి చర్యలపై భారతీయ జనతా పార్టీ గట్టిగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ సెక్రటరీ శ్రీ మాణిక్య రెడ్డి మరియు కె. శ్రీనివాస్ వర్మ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# ఐక్యతకు వేదికగా ఇఫ్తార్



**చేవెళ్ల, మార్చి 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రంజాన్ సందర్భంగా కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. రఫియా సుల్తానా ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో జరిగింది. ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రంజాన్ ప్రాముఖ్యతను వివరించి, ఉపవాసం, ప్రార్థన, నియమం, దానధర్మాల విలువలను ప్రస్తావించారు. అనంతరం అందరూ కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమం ఐక్యత, స్నేహ భావానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులతో పాటు జీడీసీ వికారాబాద్ వారు కూడా పాల్గొన్నారు

# నవోదయ ఫలితాల్లో 24వ ర్యాంకు సాధించిన మోక్షజ్ఞ

**మోక్షజ్ఞను సన్మానించిన సర్పంచులు, టీచర్లు**



**యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి):** నవోదయ పరీక్ష ఫలితాల్లో నల్లవెల్లి గ్రామానికి చెందిన జిల్లా మోక్షజ్ఞ రాష్ట్రస్థాయిలో 24వ ర్యాంకుతో 91.25 శాతం మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా మోక్షజ్ఞను గ్రామ సర్పంచ్ కిషన్, చింతపర్ల సర్పంచ్ రమేష్ నల్లవెల్లి గ్రామ స్కూల్ టీచర్లు ఉపసర్పంచ్ కాసాని రవి గౌడ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ప్రణాళిక బద్ధంగా చదవడం వల్లే ఉత్తమమైన ర్యాంకు సాధించాడని మోక్షజ్ఞ తల్లిదండ్రులు చెప్పారు. నవోదయకు ఎంపిక అవడం సంతోషంగా ఉందని చెప్పారు. మోక్షజ్ఞ నవోదయకు ఎంపిక కావడం గ్రామానికి తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉందని ఆయన ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# ఎల్పీజీ సంక్షోభంపై గాంధీభవన్‌లో ఎన్ఎస్‌యూఐ ఆందోళన

**- గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలిపిన రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి**



**మొయినాబాద్ :మార్చ్ 18 ( ప్రజా జ్యోతి)**రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎల్పీజీ గ్యాస్ సంక్షోభంపై తెలంగాణ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీభవన్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ సిలిండర్లను ప్రతీకగా ఉంచి ధరల పెరుగుదల, సరఫరా లోపాలపై విద్యార్థి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరతతో పాటు ధరలు అమాంతం పెరగడం వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా హాస్టల్ మెస్సులు, పీజీ వసతిగృహాలు సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల విద్యార్థులకు సమయానికి భోజనం అందని పరిస్థితి నెలకొంది అని తెలిపారు. దీని వల్ల వేలాది మంది విద్యార్థుల దైనందిన జీవితం అస్తవ్యస్తమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చి చదువుకుంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులపై ఈ సంక్షోభం తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. సరైన ఆహారం అందకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను నియంత్రించడంలో విఫలమైందని, సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించలేకపోతుందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాహుల్ యాదవ్, లీగల్ సెల్ అక్బర్, రాష్ట్ర కార్యదర్శులు కరుణాకర్, రాకేష్, కార్తికేయ, చేవెళ్ల ప్రధాన కార్యదర్శి శివకుమార్, సోహైల్, సుమన్, హసన్, ఇమ్రాన్, సుమంత్, వికాస్, జయవర్ధన్, ప్రశాంత్, మౌళి, సాయీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాలకు అడ్డుకట్ట

**- ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**

**- సిల్వర్ డెల్ పాఠశాలలో అగ్నిప్రమాదాలపై అవగాహన**



**చేవెళ్ల, మార్చి 18 (ప్రజా జ్యోతి):** అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తత, సరైన అవగాహన అత్యవసరమని ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణంలోని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అగ్నిమాపక బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ ఫైటర్స్ గోపాల్, ప్రశాంత్, హెడ్ కానీ కానిస్టేబుల్ దస్తగిరి విద్యార్థులకు అగ్ని ప్రమాదాల కారణాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, రద్దీ ప్రదేశాల్లో పాటించాల్సిన భద్రతా నియమాలను తెలియజేశారు. పాఠ్య పుస్తకాలలోని విజ్ఞాన శాస్త్రాన్ని అనుసంధానం చేస్తూ అగ్ని ప్రమాదాలను సులభంగా నివారించే మార్గాలు, ప్రమాద సమయంలో చేపట్టాల్సిన ప్రాథమిక చికిత్స విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి, ప్రిన్సిపల్ సునీత రెడ్డి, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డివిజన్ లో మౌలిక వసతులు కల్పించడమే నా లక్ష్యం

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ సందయ్య నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు ను ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానికవాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డివిజన్ లోని ప్రతి కాలనీలలో, బస్తీల్లో గుంతలమయం లేకుండా సౌకర్యవంతమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి స్థానికవాసులకు వెసులుబాటుగా ఉండేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లను వేయిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో అధిగమించామని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్లైతే తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ సొంత ఖర్చులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుడి, బడి నిర్మించి స్థానిక నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ.. అందులో భాగంగా సైయింట్ ఫౌండేషన్ ద్వారా సెమీ స్కిల్ సెంటర్ లో రెండు వేల పై చిలుకు మహిళలకు వివిధ కోర్స్ లలో శిక్షణ కల్పించి వారికీ ఉపాధి కల్పించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఆరంభ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు బసవయ్య, కోదండరావు, సురభి కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, సబినా కుమారి, నీలకంఠ రెడ్డి, సౌజన్య, కల్యాణి, జయ, రాములమ్మ, కుటుంబరావు, నరసింహ రెడ్డి, నెంరామ్ చౌదరి, బలరాం వర్మ, సాంబశివరావు, శిరీష, డాక్టర్ మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అఫ్రీన్, లక్ష్మి జయలక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# సుదర్శన హోమం, లక్ష్మీ నరసింహ స్వామి ప్రత్యేక పూజలు

**--భక్తులకు అన్నదానం.: జంపన ప్రతాప్**





**బోయినపల్లి,మార్చి 18. (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్‌లోని శ్రీ దేవి పోచమ్మ శివలింగేశ్వర స్వామి ఆలయ 28వ వార్షికోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సహిత సుదర్శన హోమం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు డి.ఎం. అశోక్ కుమార్, యాదవ రావు, తీరత్ కుమార్, రవీందర్, నవీన్, సిద్దార్థ, ప్రభాకర్, దాతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిల్లర్ల వద్ద ఉన్న బియ్యాన్ని త్వరితగతిన ఎఫ్ సీఐకి తరలించాలి

**- మిల్లర్లను అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 18( ప్రజా జ్యోతి):** రబీ సీజన్ వరి ధాన్యం సేకరణలో వేగం పెంచాలని, మిల్లర్ల వద్ద ఉన్న బియ్యాన్ని త్వరితగతిన ఎఫ్‌సీఐకి తరలించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రబీ 2025-26 సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న 129 వరి ధాన్యం సేకరణ కేంద్రాలను అధికారులు స్వయంగా పరిశీలించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే, గతంలో ఇచ్చిన పాత గోనె సంచులను మిల్లర్లు పౌరసరఫరాల అధికారులకు తిరిగి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఈ



సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిప్యూటీ డిఆర్డిఏ నరసింహులు, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు బాలేష్ గుప్త, శ్రీనివాస్ గుప్త, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల మహేష్ రెడ్డి ఇఫ్తార్ విందు..

**ఇఫ్తార్ విందుతో సోదరభావం -- భారీగా హాజరైన ప్రజలు, నాయకులు**





**పరిగి, మార్చి 18 (ప్రజా జ్యోతి):** పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం బృందావన్ గార్డెన్‌లో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ అలాగే పరిగి పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపవాసంలో ఉన్న ముస్లింలకు ఉపవాస విరమణ చేయించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ఈ నెలలో పాటించే ఉపవాసాలు, ప్రార్థనలు ఆధ్యాత్మికంగా ఎంతో గొప్పవని తెలిపారు. ఈ సమయంలో చేసే దానధర్మాలు పేదలకు ఆనందాన్ని కలిగిస్తాయని, సమాజంలో సమానత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ మాట్లాడుతూ, రంజాన్ నెల మనుషుల్లో సహనం, కరుణ, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని అన్నారు. ఇఫ్తార్ విందుల ద్వారా సమాజంలో సోదరభావం మరింత బలపడుతుందని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండే వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు బాటలు వేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

సమాజంలో ఐక్యతను పెంచే ఇటువంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల మైనారిటీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ప్రత్యేక సమావేశం లో ప్రత్యేక బడ్జెట్ ఆమోదం

**కొడంగల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పురపాలక సంఘం సవరణ బడ్జెట్ 2025-26 మరియు బడ్జెట్ 2026-27 ప్రత్యేక సమావేశం బుధవారం నాడు ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ చైర్మన్ చైర్మెన్ శ్రీ. ఎన్.ఎం ప్రశాంత్ కుమార్ గుప్తా అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి . కే.వెంకట్ రెడ్డి, ఖూాణాూ స్పెషల్ ఆఫీసర్ ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగిందని బడ్జెట్ ను సవివరముగా కౌన్సిల్ సభ్యులకు వివరించి ఆమోదించుకోవడం జరిగినది. ఇట్టి సమావేశమునకు వైస్ చైర్ పర్సన్ శంకర్ నాయక్ ఆయా వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ కమీషనర్ బి.బలరాం నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అని మున్సిపల్ అధికారులు తెలిపారు.



# శేరిలింగంపల్లి ప్రజలకు పరాభవ నామ సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

**- తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్**

**-ప్రతి కుటుంబంసుఖశాంతులతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని ఆయన కోరారు.**



**శేరిలింగంపల్లి,మార్చ్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజానీకానికి పరాభవ నామ సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్. పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సుఖశాంతులతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్పితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి చేసింది ఏమి లేదు అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరవేస్తామని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# అర్ధరాత్రి పిడుగు పడి కాడే ఎద్దు మృతి

**- మృతి చెందిన ఎద్దు విలువ రూ.90వేలు ఉంటుందన్న రైతు ఆవేదన**

**-ప్రభుత్వమే తనను ఆదుకోవాలని వేడుకోలు**



**యాలాల, మార్చ్ 18 ):** ప్రజా జ్యోతిఅర్ధరాత్రి పిడుగు పడి కాడే ఎద్దు మృతి చెందిన సంఘటన మండలం పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అక్కంపల్లి గ్రామానికి చెందిన రైతు కావలి పకీరప్పకు చెందిన ఎద్దు ప్రభుత్వము రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి వేశారు

# రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మహిళలకు ఈద్ కా తోఫాలు పంపిణీ



బంట్వారం, మార్చి18 (ప్రజా జ్యోతి): బంట్వారం మండల కేంద్రంలోని రంజాన్ పండుగను పురస్కరించుకొని, బుధవారం బంట్వారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం మహిళలకు ఈద్ కా తోఫా'లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యంగా జీవించాల్సిన అవసరం ఉందని పండుగలు మనందరినీ ఒక కుటుంబంల కలిపే శక్తిగా ఉంటాయని అందరూ సుఖసంతోషాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, ప్రభాకర్, సౌట వెంకటేశం, సిద్ది రామస్వామి, వార్డ్ మెంబర్ దొరేటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీని ఘనంగా సత్కరించిన ఆకారపు అరుణ్ పటేల్ ఘన సత్కారం

### ఐక్యంగా ముందుకు సాగుతున్న మీడియా బృందానికి ప్రశంసలు

### సేవా కార్యక్రమాలకు ఎప్పటికీ తన మద్దతు ఉంటుందన్న హామీ



**ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రాంతంలో మీడియా ఐక్యతకు నిదర్శనంగా ఏర్పడిన ఉప్పల్ మీడియా క్లబ్(పి ఎ ) నూతన కమిటీకి బుధవారం ఘన సత్కారం లభించింది. ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కమిటీ సభ్యులను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ ఎ ఎలక్ట్రానిక్ మీడియా) ప్రతినిధులు ఒకే వేదికపైకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. మీడియా ఐక్యత సమాజానికి సరైన సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మీడియా క్లబ్ సభ్యులు పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ వృత్తి విలువలను కాపాడాలని సూచించారు అలాగే ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టే ప్రతి సేవా కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# హనుమాన్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### దైవిక శక్తిని స్వచ్ఛతను పునరుద్ధరించడానికి

### సంప్రోక్షణ కార్యక్రమాలు





**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 18 (ప్రజాజ్యోతి)** తుర్కయం జాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామం నుండి ఇంజాపూర్ వెళ్లే రోడ్డు ప్రక్కన రాజీవ్ గృహకల్ప ఎదురుగా ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మంగళవారం గుర్తుతెలియని దుండగులు కొందరు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న జైశ్రీరామ్, హనుమాన్ భక్తులు, హిందూ సంఘాల నాయకులు బుధవారం ఉదయం అక్కడకు చేరుకొని హనుమాన్ విగ్రహం ధ్వంసం చేయడంపై వారు తీవ్రంగా మండిపడ్డారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా చోటుచేసుకున్న ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ధ్వంసమైన హనుమాన్ విగ్రహానికి మరమ్మత్తులు చేపట్టి,దైవిక శక్తిని స్వచ్ఛతను పునరుద్ధరించడానికి, పవిత్ర సాంప్రదాయాల ఉల్లంఘనలకు ప్రాయశ్చిత్తంగా పరిసరాలను శుద్ధి చేసి పవిత్ర జలం పురోహితుల వేదమంత్రాలు ఆచారాలతో హనుమాన్ విగ్రహానికి సంప్రోక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తొర్రూర్ గ్రామానికి చెందిన భక్తులే కాకుండా పరిసర ప్రాంతాలకు చెందిన హనుమాన్ భక్తులు విచ్చేసి సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్,జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రమేష్, నక్క శివలింగం గౌడ్, కార్తీక్ గౌడ్, బండారి రణధీర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు నలపరాజు సైదులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదురుకోలేకనే రోహిత్ రెడ్డిపై అక్రమ కేసులు

### --అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న స్వాగతిస్తాం

### -విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు



తాండూరు మార్చ్ 18 ప్రజా జ్యోతి :- తాండూర్ లో రాజకీయంగా ఎదురుకోలేకనే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిపై అక్రమ కేసులు పెట్టేందుకు కుట్ర జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజ్ గౌడ్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు . బుధవారం రోజు తాండూరు పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ, పట్లోళ్ళ నర్సింలు, నరేందర్ గౌడ్, పలు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, నేతలు మాట్లాడుతూ తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. ఈనెల 15న మొహీనాబాదు జరిగిన డ్రగ్స్ కేసులో వ్యక్తిగత రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని అన్నారు. జరిగిన ఘటన మార్చ్ 15న జరిగితే ఒక్కరోజు ముందుగా ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారని గుర్తు చేశారు. అక్కడ డ్రగ్స్, తుపాకుల కాల్పులపై సెక్షన్‌లను తారుమారు చేసి కావాలని మాజీ ఎమ్మెల్యే ను ఇరికించారని ఆరోపించారు. తాండూరు నియోజకవర్గంలో పైలట్ రోహిత్ రెడ్డికి ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వ లేకనే పోలీస్ కేసుల్లో ఇరికిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా బీఆర్ఎస్ పార్టీని కూడా కేసులోకి లాగడం ఏంటని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పోలీసులను పంపించి మత్తు పదార్థాలకు చెందిన కిట్లు పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గంజాయి కేసులు పెరిగి పోయాయాని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వరాల శ్రీనివాస్ రెడ్డి, శోభారాణి, పరిమళ, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం, పార్టీ అధ్యక్షులు పంజుగుల నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు సురేష్ నాయక్, జావిద్, నాయకులు సంతోష్ గౌడ్, రుద్రుపాటిల్ పలువురు కార్యకర్తలు ఉన్నారు.



# రోడ్డు విస్తరణ 60 ఫీట్ల నుండి 30 ఫీట్ల తగ్గించాలి

**కొడంగల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి న్యూస్** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో అభివృద్ధి పనులలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు 60 ఫీట్ల నుంచి నుంచి 30 ఫీట్లకు తగ్గించాలని బుధవారం కొడంగల్ మున్సిపల్ మొదటి జనరల్ బాడీ మీటింగ్ సందర్భంగా (వికారాబాద్ జిల్లా కలెక్టర్ రానందుకు కొడంగల్,,మున్సిపల్ చైర్మన్ ఎన్ మ్ ప్రశాంత్ కుమార్ గారు మరియు మున్సిపల్ కమిషనర్ గారికి రెండవ వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధు సుధన్ యాదవ్ గారు,, వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలుపుతూ రోడ్డు వెడల్పు తగ్గించాలని , 60 ఫీట్ల నుండి 30 ఫీట్ల వరకు తగ్గించాలి అని కొడంగల్ మున్సిపల్,,ఛైర్మెన్ మరియు,,కమిషనర్ గార్లకు కోరడంజరిగిందని తెలిపారు.
కొడంగల్ మున్సిపల్ లో వినాయక చౌరస్తా నుండి గౌరారం రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు లో భాగంగా 30 బై 30 ఫిట్లు వెడల్పు రోడ్డును 15 బై 15 ఫిట్లు వరకు పరిమితం చేయాలని కొడంగల్ మున్సిపల్ చైర్మన్, ఎన్ మ్ ప్రశాంత్ కుమార్ మరియు కమిషనర్ బలరాం నాయక్ గారికి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ మరియు



మాజీ కౌన్సిలర్ ఆర్ మధుసూదన్ యాదవ్ గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో , వి రవీంద్రచారీ,మంగలి శేఖర్, హోటల్ చిన్న, మాఫీ వెంకట్, ఏర్పుల మోహన్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# పీర్జాదిగూడలో చలివేంద్రం ప్రారంభం

### - వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యం




**ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో కొల్తూరు సాయి కుమార్ తల్లి దండ్రులు అనసూయ, యాదయ్య ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,చేరుకు మహేష్ గౌడ్ అతిథులుగా పాల్గొన్నారు.?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సాయి కుమార్ ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.?సమాజంలో తోటి వారికి సాయం చేయాలనే ఆలోచన గొప్పది. వేసవి కాలంలో దాహంతో ఉన్న వారికి మంచినీరు అందించడం అన్నిటికంటే మిన్న.సాయి కుమార్ లాంటి యువకులు ముందుకు వచ్చి ఇలాంటి సేవా శ్రీకార్యక్రమాలు చేపట్టడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది.?ఈ చలివేంద్రం ద్వారా వేసవి కాలం ముగిసే వరకు నిరంతరం శుభ్రమైన మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.?ఈ కార్యక్రమంలో ఉమేష్ రెడ్డి, రాజు గౌడ్, సాయి రెడ్డి, సందీప్ చింటు,బంటీ, జంగయ్య, ఇర్ఫాన్,నవీన్,మహేందర్, సందీప్ రెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

